
SCIENCE
28, 2022
Organised By
GPS Map



SCIENCE
28, 2022
Organised By
GPS Map Camera
Nelakondapally, Telangana, India
423Q+JVR, Nelakondapally, Telangana 507160, India
Lat 17.105076°
Long 80.039584°
28/02/22 12:24 PM
Google


NATIONAL SCIENCE DAY
Feb.28, 2022
"Integrated Approach in Science & Technology
for a Sustainable
Organised By
All Science Departments
GDC Nelakondapally

# డిగ్రీ కళాశాలలో ఘనంగా సైన్సు దినోత్సవం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 28 (మనం న్యూస్) :**
నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్సు దినోత్సవాన్ని సోమవారం ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భౌతిక శాస్త్రవేత్త సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ప్రిన్సిపల్ డాక్టర్ ఏ పరంజ్యోతి మాట్లాడుతూ భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ లో భాగంగా ఒకే రంగు కాంతి మరిన్ని రంగులుగా విడిపోవడాన్ని ప్రపంచానికి మొట్టమొదట తెలియజేసిన శాస్త్రవేత్త సివి రామన్ అన్నారు. రామన్ ఎఫెక్ట్ తో సైన్స్ లో నోబెల్ బహుమతి పొందిన తొలి భారతీయుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఎన్నో అణుధార్మికతకు సంబంధించిన పరిశోధనలు చేసిన గొప్ప శాస్త్రవేత్త సి.వి.రామన్ అన్నారు. సి.వి.రామన్ చేసిన సేవలకుగాను 1954 లో భారతరత్న అవార్డు పొందారన్నారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థులు శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ మాధవరావు, పి అనిత, బి నాగేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాస్, జానకి రామారావు, మాధవి, బి కవిత, టఘు రఫీ, డాక్టర్ వెంకటరాజం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.